పెరుగుతున్న ఏలేరు నీటిమట్టం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న భారీ వర్షాలతో ఏలేరు రిజర్వాయర్ నీటిమట్టం క్రమేపి పెరుగుతుంది. పరివాహక ప్రాంతాల నుంచి 7 వేల క్యూసెక్కులకుపైగా వరదనీరు వచ్చి చేరడంతో రిజర్వాయర్ నీటిమట్టం 79.45 మీటర్లకు చేరుకుంది. దిగువను వర్షాలు కురుస్తుండటంతో ఏలేరు నుంచి నీటి విడుదలను పూర్తిగా నిలిపివేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు 200 క్యూసెక్కులు, తిమ్మరాజు చెరువుకు 20 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.


నిండికుండలా ఉన్న ఏలేరు

అతివృష్టి..అనావృష్టి...!

- అల్పపీడనంతో కొనసాగుతున్న వర్షాలు
- ఏలేరు, సుద్దగడ్డ వరదతో రైతులకు నష్టాలు
- కనీసం గండ్లు పూడ్చని వైనం
- హామీలను మరచిన కూటమి నేతలు
- డిప్యూటీ సిఎం నియోజకవర్గంలోనే ముంపు

ఈబిసి కాలనీకి వెళ్లే మార్గం దుస్థితి

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో గత మూడు రోజులుగా జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. మొన్నటి వరకు అనావృష్టి పరిస్థితులను ఎదుర్కొన్న రైతాంగం ప్రస్తుత వర్షాలు, వరదలతో అతివృష్టితో అష్ట కష్టాలు పడుతున్నారు. ముఖ్యంగా పిఠాపురం రైతాంగం ఎక్కువగా నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. తాము అధికారంలోకి వస్తే ఏలేరు, సుద్దగడ్డ ఆధునికీకరణకు నిధులను కేటాయించి అన్నదాతలను ఆదుకుంటామంటూ కూటమి పెద్దలు ఎన్నికల సమయంలో పెద్ద ఎత్తున హామీలను గుప్పించారు. అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా ఏలేరు, సుద్దగడ్డ ఆధునికీకరణ కోసం ఒక్క రూపాయి కూడా నిధులను కేటాయించలేదు. దీంతో ఇక్కడి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. రాష్ట్ర డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం ఆయకట్టు ఏలేరుకు శివారున ఉండడంతో కష్టాలు, నష్టాలు తప్పడం లేదు.

ఆధునికీకరణ మాట మరిచారా..?

ప్రస్తుతం వర్షాలతో జిల్లా వ్యాప్తంగా 2900 మందికి చెందిన సుమారు 8 వేల ఎకరాల్లో వరి పంట నీట మునిగిందని వ్యవసాయ శాఖ అంచనా వేస్తుంది. ఇందులో పిఠాపురం మండలంలో అత్యధికంగా 2 వేలు ఎకరాలు, గొల్లప్రోలు మండలంలో 1625 ఎకరాల్లో వరి, 225 ఎకరాల్లో పత్తి నీట మునిగింది. పెదపూడిలో 800, సామర్లకోట మండలంలో 425, యు.కొత్తపల్లిలో 300, కాకినాడ రూరల్ 255, ప్రత్తిపాడు మండలంలో 412, కరప 400, కిర్లంపూడి 375, తునిలో 200 ఎకరాల్లో ఇలా మొత్తంగా 8 వేలు ఎకరాల్లో పంటలు నష్టపోయే అవకాశం ఉందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. 16 మండలాల్లో 85 గ్రామాలపై వరద ప్రభావం పడింది. ఇది ప్రాథమిక అంచనా మాత్రమే. ఇంకా నష్టం అంచనాలు పెరిగే అవకాశం ఉంది. అల్పపీడనాలు, భారీ వర్షాలు, వరదలు వచ్చినప్పుడు పిఠాపురం నియోజకవర్గానికే ఎక్కువగా నష్టం ఏర్పడుతుంది. దీనికి కారణం ఏలేరు, సుద్దగడ్డ ఆధునికీకరణ పనులు పూర్తి కాకపోవడమే. ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నా అన్నదాతల కష్టాలను తీర్చే నాథులు మాత్రం కరువవుతున్నారు. ఏలేరు ప్రాజెక్టు సాగు నీటి ఆధారంగా జగ్గంపేట, పెద్దాపురం, తుని, ప్రత్తిపాడు, పిఠాపురం నియోజకవర్గాల్లోని దాదాపు 53 వేల ఎకరాల్లో పంటలు పండుతున్నాయి. ఏలేరు ఆధునికీకరణలో పేజ్ 2లో మిగిలిన 40 శాతం పనులను పూర్తికి రూ.394 కోట్ల నిధులతో గత సర్కారు హయాంలో అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అయితే ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదు. ఏలేరు ఆధునికీకరణ పేరుతో ఇచ్చిన నిధులను గత ప్రభుత్వం వాడకుండా నిర్లక్ష్యం చేసింది. తప్పకుండా ఏలేరు కాలువల అభివృద్ధికి ఎన్‌డిఎ ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని సిఎం చంద్రబాబు అన్నారు. గతేడాది సెప్టెంబర్ 11న ఏలేరు వరద కారణంగా నష్టపోయిన కిర్లంపూడిమండలం రాజుపాలెం ముంపు ప్రాంతాల్లో ఆయన పర్యటించారు.

గతేడాది ఏలేరుకి వరదలు పోటెత్తిన నేపథ్యంలో జిల్లాలో భారీ నష్టం వాటిల్లింది. ఏజెన్సీ ప్రాంతంలో భారీగా వర్షాలు కురుస్తుండడంతో ఏలేరు రిజర్వాయర్‌లోకి దాదాపు 45 వేల క్యూసెక్కుల నీరు దిగువకు వచ్చి చేరడంతో 10 మండలాల్లో 86 గ్రామాల ప్రజలు ప్రభావితమయ్యారు. ప్రధానంగా 60 గ్రామాలను వరద పూర్తిగా ముంచేసింది. 62 వేల ఎకరాల్లో వరి పంట నేలమటమైంది. 143 గృహాలు దెబ్బతిన్నాయి. 225 కిలోమీటర్ల మేర రహదారులు ధ్వంసమయ్యాయి. రూ.7,790 లక్షలతో శాశ్వత పునరుద్ధరణ ప్రతిపాదనలు వెళ్లాయి. 2.463 కి.మీ పొడవున సాగునీటి కాలువలకు నష్టం వాటిల్లింది. ఈ ఏడాది కూడా వరదలు ప్రారంభమయ్యాయి. అదే స్థాయిలో నష్టాలు వచ్చే అవకాశం కనిపిస్తోంది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర దగ్గరగా కావస్తున్నప్పటికీ ఏలేరు ఆధునికీకరణ కోసం ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేకపోతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే సుద్దగడ్డ ఆధునికీకరణను గత ప్రభుత్వం పూర్తిగా గాలికి వదిలేసింది. అంతక ముందు టిడిపి ప్రభుత్వం రూ.160 కోట్లు కేటాయించి పనులకు శంఖుస్థాపన చేసినా ఆధునికీకరణ జరగలేదు. సుద్దగడ్డ కాలువ ఆధునికీకరణ జరిగితే గొల్లప్రోలు, ప్రత్తిపాడు మండలాల్లో సుమారు 25 వేల ఎకరాల పంటలు సాగునీరు పుష్కలంగా అందడమే కాకుండా ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. ఇప్పుడు మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రిగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా దీని ఆధునికీకరణ కోసం ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు. ప్రస్తుతం సుద్దగడ్డ వాగు పొంగుతుండడంతో గొల్లప్రోలు ఇబిసి, జగనన్న కాలనీలు పూర్తిగా ముంపునకు గురయ్యాయి. ప్రస్తుతం జగనన్న కాలనీలో నివాసం ఉంటున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గొల్లప్రోలు మండలంలో సుద్దగడ్డ వాగు సమస్యకు ఇక్కడి ఎంఎల్‌ఎగా పూర్తి స్థాయి పరిష్కారం చూపుతానని గతేడాది సెప్టెంబర్ 9న ఏలేరు ప్రాజెక్టు పరిధిలోని వరద ప్రభావిత ప్రాంతాల పర్యటనలోనూ, ఎన్నికల సమయంలో ఈ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని పవన్ కల్యాణ్ వాగ్దానం చేశారు. కానీ నేటికీ ఈ సమస్యకు పరిష్కారం చూపే దిశగా పాలకులు కనీసం ఆలోచనలు చేయడం లేదు. ఇప్పటికైనా పాలక పెద్దలు స్పందించి ఏలేరు, సుద్దగడ్డ వాగు ఆధునికీకరణ పనులను త్వరితగతిన చేపట్టాలని నియోజకవర్గానికి చెందిన రైతులు, ప్రజలు కోరుతున్నారు.

23న సిఎం చంద్రబాబు పర్యటన

-ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి - సామర్లకోట, పెద్దాపురం

'స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 23న పెద్దాపురంలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి, ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో హెలిప్యాడ్, ప్రజా వేదిక, ఇతర కార్యక్రమాలకు అనువైన ప్రదేశాలను పరిశీలించారు. తొలుత సామర్లకోట ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఉన్న పూర్ణ కల్యాణమండపం, జి.రాగంపేట రోడ్డులోని హెలిప్యాడ్, హెలిప్యాడ్‌కు ఎదురుగా ఉన్న ఖాళీ స్థలం, మరిడమ్మ గుడి వద్ద ఉన్న చెరువు, మెట్టేవారి కల్యాణ మండపం ఇతర ప్రదేశాలను పరిశీలించారు. అధికారులతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 23న 'స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో సిఎం చంద్రబాబు పెద్దాపురంలో పర్యటించేందుకు అవకాశం ఉందన్నారు. ఈ పర్యటన అధికారికంగా ఖరారు కాలేదని ఆయన తెలిపారు. సిఎం పర్యటనను దష్టిలో ఉంచుకుని క్షేత్రస్థాయిలో అనువైన ప్రదేశా లను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించడం జరిగిందన్నారు. సిఎం పర్యటనకు సంబంధించిన ప్రాథమిక ఏర్పాటులపై అధికారులు ప్రత్యేక దష్టి పెట్టాలని ఆయన ఆదేశించారు. ఈ పర్యటనలో నగరపాలక సంస్థ కమిషనర్ భావన, డిఆర్ఒ జి.వెంకటరావు, ఆర్‌డి ఒలు ఎస్.మల్లిబాబు, కె.శ్రీరమణి, జడ్‌పి సిఇఒ లక్ష్మణరావు, అదనపు ఎస్‌పి ఎస్.శ్రీనివాస రావు, డిపిఒ వి.రవికుమార్, నాయకులు పాల్గొన్నారు.

హెలిపాడ్ ఏర్పాట్లును పరిశీలిస్తున్న కలెక్టర్, ఎంఎల్‌ఎ

ముంపు నివారణకు శాశ్వత చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - గొల్లప్రోలు

సుద్దగడ్డ వరద ముంపు నివారణకు శాశ్వత చర్యలు తీసుకోవాలని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.రాజశేఖర్ డిమాండ్ చేశారు. మంగళవారం గొల్లప్రోలు, చేబ్రోలు మధ్యలో సుద్దగడ్డ వరదతో ముంపునకు గురియైన పంట పొలాలను ప్రజాసంఘాల నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఠాపురం నియోజకవర్గంలో ప్రతి ఏడాది ఖరీఫ్‌లో అధిక వర్షాలు, వరదలు వల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని అన్నారు. డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో రైతన్నలను ఆదుకోవడానికి శాశ్వత వరద ముంపు నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సుద్దగడ్డ, ఇతర వాగులను ఆధునికీకరణ చేపట్టాలని, అందుకు డిప్యూటీ సిఎం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ ర్యటనలో ప్రజాసంఘాల నాయకులు టి.రాజా, ఎంజి.సూరిబాబు, జైరాం పాల్గొన్నారు.

మునిగిపోయిన పొలాలను పరిశీలిస్తున్న రాజశేఖర్

ఇఎస్ఐలో ఖాళీలను భర్తీ చేయాలి

ప్రజాశక్తి - కాకినాడ

ఇఎస్ఐలో ఖాళీలను భర్తీ చేయాలని రాజ్యసభ సభ్యులు సానా సతీష్‌బాబు కేంద్ర కార్మిక, ఉపాధి, యువజన, క్రీడా వ్యవహారాల మంత్రి డాక్టర్ మాన్సుఖ్ మాండవియాను కోరారు. ఈ మేరకు ఎంపి కార్యాలయం మంగళవారం ఒక ప్రకటనను విడుదల చేసింది. మంగళవారం ఢిల్లీలో కేంద్రమంత్రిని ఎంపి సతీస్ కలిసి పలు సమస్యలను వివరించారు. కాకినాడ ఇఎస్ఐ ఆసుపత్రిలో సిబ్బంది కొరత ఉందని, 500 పడకల సామర్థ్యం గల ఈ ఆసుపత్రిలో మొత్తం 205 పోస్టులు మంజూరయ్యాయని అన్నారు. ప్రస్తుతం 88 కీలక పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. కావున ఖాళీలను తక్షణం భర్తీ చేసి ఆసుపత్రి పూర్తి స్థాయి సేవలు అందించేలా చూడాలని కోరారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి అవసరాన్ని ప్రస్తావించారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఖేలో ఇండియా ప్రాజెక్టుల పూర్తి, ప్రతి జిల్లాలో అదనపు ఖేలో ఇండియా సెంటర్స్, రాయలసీమలో కొత్త ఎస్ఎఐ ట్రైనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు.

కేంద్రమంత్రితో మాట్లాడుతున్న ఎంపి సానా సతీష్

కూటమి ప్రభుత్వంతోనే స్వర్ణాంధ్ర సాకారం

ప్రజాశక్తి - కాజులూరు

కూటమి ప్రభుత్వంలోనే స్వర్ణాంధ్ర సాకారం అవుతుందని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. మండలంలోని జగన్నాథగిరి గ్రామంలో నిర్వహించిన 'మన ఊరు- మన సుభాష్' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలని, గ్రామాలు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు వెచ్చించి పని చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వ ఏడాది కాలంలోనే నియోజకవర్గానికి రూ.125 కోట్లు నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేశామన్నారు. మరిన్ని నిధులు తీసుకొచ్చి ప్రాధాన్యత క్రమంలో సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు చవ్వాకుల నారాయణమూర్తి, మేడిశెట్టి పెద్ద, సిరిపురం డిసి పేపకాయల బాబ్జి జగన్నాథగిరి, ఆర్యవటం పిఎసిఎస్ ఛైర్మన్ కొండమూరి సత్యనారాయణ, నాయకులు కోట తాతబ్బాయి, దేగల వెంకటసతీష్‌రెడ్డి, శేషారావు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న మంత్రి వాసంశెట్టి సుభాష్

80 శాతం రాయితీపై వరి విత్తనాలు

ప్రజాశక్తి - గొల్లప్రోలు

వర్షాలతో వరి పంట నాశనం అయిన రైతులకు 80 శాతం రాయితీపై విత్తనాలను ప్రభుత్వం అందిస్తుందని వ్యవసాయ శాఖ జెడి ఎన్.విజయ్‌కుమార్ తెలిపారు. గత 4 రోజులుగా కురుస్తున్న వర్షాల ప్రభావంతో మండలంలోని పలు ప్రాంతాల్లో వరి పొలాలు నీట మునిగాయి. ఈ నేపథ్యంలోనే మంగళవారం చేబ్రోలు, సీతానగరం, లక్ష్మీపురం ప్రాంతాలలో నీట మునిగిన పంట పొలాలను వ్యవసాయ శాఖ జెడి విజయ్‌కుమార్, ఎడి పి.స్వాతి పరిశీలించారు. ఈ సందర్భంగా జెడి మాట్లాడుతూ నీట మునిగిన పంట పొలాల్లో రైతులు తిరిగి పంటను వేసేందుకు అవసరమైన విత్తనాలను ప్రభుత్వం 80 శాతం రాయితీపై సరఫరా చేస్తుందని తెలిపారు. పంట సమయం వృధా కాకుండా ఆ విత్తనాలను ఎదజల్లే పద్ధతిలో పంటను సాగు చేయాలని సూచించారు. ఈ పర్యటనలో ఉద్యానవన శాఖ అధికారి వై.సోమరాజుశేఖర్, మండల వ్యవసాయ శాఖ అధికారి కెవివి.సత్యనారాయణ, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన కార్యదర్శి సూరిశెట్టి జయకృష్ణ, రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

ఇడిసితో తీర ప్రాంత గ్రామాల అభివృద్ధి

ప్రజాశక్తి - తాళ్లరేవు

కోరంగి మడ అడవుల సంరక్షణలో భాగంగా ఎకో డెవలప్‌మెంట్ కమిటీ(ఇడిసి) ద్వారా గ్రామాలను అభివృద్ధి చేయనున్నట్లు ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజు అన్నారు. మంగళవారం మండలంలోని పటవల పంచాయతీ కొత్తూరు గ్రామంలో రూ.2 లక్షలతో నిర్మించిన దుకాణ సముదాయాలను, గాడి మొగ పంచాయతీ పెద వలసల గ్రామంలో రూ.2 లక్షలతో ఆధునికీకరించిన పీతల మార్కెట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఇటీవల 21 ఇడిసిలకు రూ.42 లక్షల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఆ నిధులతో ఆయా గ్రామాలలో అవసరమైన అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం కొత్తూరులో ఇటీవల శస్త్ర చికిత్సలు చేయించుకున్న కె.ధర్మారావు, అరదాడి ధర్మారావులను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్ర మంలో రేంజర్ ఎస్ఎస్ఆర్.వరప్రసాద్, సర్పంచులు పి.చినకామేశ్వరరావు, కె.గోవలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

మహారాణి సత్రం ట్రస్ట్ బోర్డ్ నియామకం

ప్రజాశక్తి - శంఖవరం, రౌతులపూడి

మండలంలోని కత్తిపూడిలో ఉన్న రాజా వత్సవాయి బుచ్చి సీతయ్యమ్మ జగపతి బహుదూర్ మహారాణి సత్రానికి ట్రస్ట్ బోర్డును ప్రభుత్వం నియమించింది. నూతన పాలకవర్గం ఛైర్మన్‌గా శ్రీసోమరౌతు చంద్రమౌళి, సభ్యులుగా గజ్జి వరలక్ష్మి, దేవులపల్లి ఎస్‌విఎస్.ప్రకాష్, పక్కుర్తి సతీష్, చిట్రా శివభవాని, గవిరెడ్డి నాగలక్ష్మి, కామారెడ్డి కాశి నియమితులయ్యారు. నూతన పాలక మండలి త్వరలో ప్రమాణస్వీకారం చేయడం జరుగుతుందని సత్రం కార్యనిర్వాహణాధికారి వెంకటేశ్వరరావు వెల్లడించారు.

చంద్రమౌళికి అభినందనలు

కత్తిపూడి మహారాణి సత్రం నూతన ఛైర్మన్‌గా ఎంపికైన రౌతులపూడి మండలం బలరామ పురంకు చెందిన శ్రీసోమరౌతు చంద్రమౌళిని పలువురు టిడిపి నేతలు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు తమరాల సత్యనారాయణ, ఎంపిటిసి సభ్యులు శ్రీసోమరౌతు రవి, మాజీ సర్పంచ్ జట్ల రాజా, నాయకులు లెక్కల రాము, పసగడుగుల రమణ, ఎనుముల దొర పాల్గొన్నారు.

ఉత్తమ విఆర్‌ఒకు సన్మానం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ విఆర్‌ఒగా అవార్డు పొందిన అవసరాల కిషోర్‌ను ఏలేశ్వరం ప్రకృతి పరిరక్షణ సంఘం సభ్యులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎస్.విజయబాబు మాట్లాడుతూ విఆర్‌ఒగా కిషోర్ ఉత్తమ సేవలందిస్తున్నారని కొనియాడారు. ప్రకృతి పరిరక్షణ సంఘంలో ముఖ్యపాత్ర పోషిస్తున్నార తెలిపారు. అలాగే ఇటీవల ఇటలీలో జరిగిన యువజన ఉత్సవాలకు రెండు రాష్ట్రాల తరపున హాజరైన సిస్టర్ ప్రమీలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ అనసూరి నాగేశ్వరరావు, కార్యదర్శి గోళ్ళ నాగేశ్వరరావు, కోశాధికారి కోట శ్రీనివాస్ చక్రవర్తి, సహాయ కార్యదర్శి రైతు సహదేవుడు, తిరగటి సత్యనారాయణ, కోరాడ నారాయణరావు, కర్రోతు సత్యనారాయణ, వరుపుల చిట్టిబాబు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సునీత పాల్గొన్నారు.

విఆర్‌ఒను సత్కరిస్తున్న సంఘం సభ్యులు

సిహెచ్‌సిలో డిసిహెచ్‌ఎస్ తనిఖీలు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం డిసిహెచ్‌ఎస్ డాక్టర్ స్వప్న ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఆమె ఆసుపత్రికి వస్తున్న రోగులు, అందిస్తున్న వైద్య సేవలు, ఆసుపత్రిలో ఉన్న వైద్య పరికరాలు, సిబ్బంది, సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఉమామహేశ్వరి ఆసుపత్రిలో అందిస్తున్న సేవలను ఆమెకు వివరించారు. త్వరలోనే వైద్యుల కొరతను తీరుస్తామని అన్నారు.

సిహెచ్‌సిలో తనిఖీలు చేస్తున్న డిసిహెచ్‌ఎస్

బాస్కెట్ బాల్‌లో రాణించిన శ్రీచైతన్య విద్యార్థులు

ప్రజాశక్తి - కాకినాడ

ఈ నెల 14వ తేదీ నుంచి 17 వరకూ పిఠాపురంలో జరిగిన అండర్-18 బాస్కెట్ బాల్ పోటీలలో శ్రీచైతన్య ఐపిఎల్ క్యాంపస్‌కు చెందిన విద్యార్థిని ఎం.లక్ష్మీ మానస కెప్టెన్‌గా సారథ్యం వహించిన జట్టు రన్నర్‌గా నిలిచింది. ఈ జట్టులో మరొక క్రీడాకారిణి పి.హరిని ఉత్తమ ప్రతిభను చాటుకుంది. ఈ సందర్భంగా శ్రీ చైతన్య కళాశాలల ఎగ్జిక్యూటివ్ ఎజిఎం హరిప్రసాద్ విద్యార్థులను అభినందించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఇదే పట్టుదలతో చదువులోనూ రాణించాలని అన్నారు. విద్యార్థులను కాకినాడ జోన్ డీన్ ఎం.శ్రీనివాస్, ప్రిన్సిపల్ మోహన్‌కుమార్, వినోద్, ఎఒ నాగేశ్వరరావు అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న ఎజిఎం హరిప్రసాద్

విద్యార్థుల్లో సేవా దృక్పథం అవసరం

ప్రజాశక్తి - తుని

విద్యార్థుల్లో సేవా దృక్పథం అవసరమని శ్రీప్రకాష్ విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి విజయప్రకాష్ అన్నారు. మంగళవారం శ్రీప్రకాష్ 49వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో విద్యార్థులతో పాటు విజయ ప్రకాష్ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సమాజానికి ఉపయోగపడేలా సేవా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. మానవ జీవితంలో ఇతరులకు సాయం చేసే గుణాన్ని విద్యార్థులు అలవర్చుకోవాలని సూచించారు. ఈ రక్తదాన శిబిరంలో 2004 నుంచి ఇప్పటి వరకు 2,300 యూనిట్ల రక్తాన్ని దానం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ బ్లడ్ బ్యాంకు ప్రెసిడెంట్ జిఎల్ఎల్. కిరణ్, రోటరీ బ్లడ్ బ్యాంకు మెడికల్ అధికారి కామరాజు, కళాశాల ప్రిన్సిపల్ ఎ.రామకృష్ణారెడ్డి, డైరెక్టర్ హెచ్‌ఆర్ వివిఎస్‌బి.బంగార్రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న విజయప్రకాష్

కార్టూ'నిజం'

ఆటో కార్మికుల నిరసన

ప్రజాశక్తి - జగ్గంపేట, ఏలేశ్వరం

జగ్గంపేటలోని టిడిపి కార్యాలయం వద్ద ఆటో కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకంతో తమ జీవనోపాధిని కోల్పోతున్నామని వారు ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక పోలీస్‌స్టేషన్ నుంచి ఆటోలతో ర్యాలీ నిర్వహించి తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం టిడిపి కార్యాలయానికి చేరుకుని ధర్నా నిర్వహించి ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూను కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు ఎస్‌విఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, ఆటో కార్మికులు పాల్గొన్నారు. అలాగే ఏలేశ్వరం మండలంలోని ఏలేశ్వరం, ఎర్రవరం, లింగంపర్తి గ్రామాల్లో ఆటో కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. మహిళలకు ఉచిత బస్సు పథకంతో తమ జీవనోపాధిని కోల్పోయామని ఆటో కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున కార్మికులు పాల్గొన్నారు.



సైన్స్ ప్రయోగాలపై అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ఎసిటి సైన్స్ సెంటర్లో కాకినాడ విద్యాంజలి పాఠశాల 10 వ తరగతి విద్యార్థులకు సైన్స్ ప్రయోగాలపై మంగళవారం అవగాహన కల్పించారు. సైన్స్ సెంటర్ నిర్వాహకులు బుద్దా శ్రీనివాస్ ఆధ్వర్యంలో భౌతిక శాస్త్రంలో రసాయన చర్యలు, సమీకరణాలపై ప్రయోగాలు చేయించారు. జంతు ప్రేమికుడు నవీన్‌నాని పాముల జీవన విధానం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు కిషోర్, ప్రయోగశాల సహాయకురాలు కె.సునీత పాల్గొన్నారు.

బాలల పరిరక్షణ చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి - పిఠాపురం

మండలంలోని ఫకద్దిన్‌పాలెంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాలల పరిరక్షణ చట్టాలపై అవగాహన కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి.దుర్గారాణి పాల్గొని బాలబాలికలకు ఉన్న హక్కుల కోసం లైంగిక వేధింపులు, మంచి స్పర్శ, చెడు స్పర్శ, బాలల సంబంధిత చట్టాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఎన్.నరసింహ మూర్తి, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్త పాల్గొన్నారు.

నానో ఎరువులపై అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి - కాజులూరు

నానో ఎరువులపై రైతులు, కౌలు రైతులు అవగాహన పెంచుకోవాలని మండల వ్యవసాయ అధికారి వి.అశోక్ కోరారు. మంగళవారం మండలంలోని తర్లంపూడి గ్రామంలో నానో ఎరువులు ఉపయోగించడం వల్ల కలిగే లాభాలను రైతులకు, కౌలు రైతులకు వివరించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ప్రతి రైతు నానో యూరియా, నానో డిఎపిపై అవగాహన పెంచుకొని తక్కువ సమయంలో ఎక్కువ ఎకరాలకు ఎరువులు పిచికారి చేసినట్లయితే సమయం ఆదాతో పాటు ఆర్థికంగా లాభం చేకూరుతుందన్నారు. సాధారణ డిఎపి ఎరువులు ఉపయోగించిన వరి పొలాన్ని నానో డిఎపి ఉపయోగించిన వరి పొలాన్ని రైతులు పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సహాయకులు, రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

ద్వారపూడిలో యువకుని ఆత్మహత్య

ప్రజాశక్తి - మండపేట

చెట్టుకు ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన ద్వారపూడి గ్రామంలో చోటుచేసుకుంది. మండపేట రూరల్ సిఐ దొరరాజు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం కొండపేట వెళ్లే దారిలో ద్వారపూడి గ్రామ శ్మశాన వాటిక వెనక ఉన్న చెట్టుకి ఒక వ్యక్తి ఉరి వేసుకుని చనిపోయిన విషయాన్ని స్థానికులు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. దీంతో మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు. సిఐ దొరరాజు, ఎస్ఐ బి.కిశోర్ సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తులో భాగంగా విఆర్ఓ, కుటుంబ సభ్యుల సమక్షంలో మృతుని జేబులు పరిశీలించారు. అందులో ఒక చిన్న పుస్తకం లభించిందని దీనిలో నా మరణానికి కారణం నేనే అని, నా బైక్ అయ్యప్ప స్వామి గుడి దగ్గర ఉంది అని రాసి ఉందని పోలీసులు తెలిపారు. కాగా మృతుడు రాయవరం మండలం మాచవరంకు చెందిన మల్లేశ్వరపు వెంకట్రావుగా గుర్తించామన్నారు. అయితే ఇతనికి ఏడిదకు చెందిన యువతితో వివాహమైందని కుమార్తె, కుమారుడు ఉన్నారన్నారు. గత రెండు నెలలుగా పిల్లలతో భార్య ఏడిద గ్రామంలోని వేరేగా నివసిస్తున్నదని, దంపతుల మధ్య మనస్పర్థలు ఉండడంతో పాటు ఆర్థిక సమస్యలతో కూడా వెంకట్రావు ఇబ్బంది పడుతున్నట్లు ప్రాథమిక విచారణలో తేలిందని పోలీసులు తెలిపారు. అందువలన మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకుని ఉండొచ్చని సిఐ తెలిపారు. గుడి దగ్గర బైక్ ని స్వాధీనం చేసుకొని, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని సిఐ తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురం గ్రామంలోని చిన్న వంతెన సమీపంలో మంగళవారం ప్రధాన పంట కాలవలో గుర్తు తెలియని మతదేహం లభ్యమయ్యింది. సుమారు 50 నుంచి 55 సంవత్సరాల గల పురుషుడు మృతదేహాన్ని పైకి తీసి శవ పంచనామా చేశారు. అనంతరం మండపేట ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు అంగర ఎస్ఐ హరీష్ కుమార్ తెలిపారు. స్థానిక విఆర్ఒ సాకా సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

తాళం పగులగొట్టి షాపులో చోరీ

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక విఘ్నేశ్వర థియేటర్ సమీపంలోని ఆర్ఎల్ గిఫ్ట్ షాప్ తాళం పగలగొట్టి దుండగులు సోమవారం రాత్రి చోరీకి పాల్పడ్డారు. బాధితుడు నాళం శ్రీను అందించిన వివరాల ప్రకారం..మంగళవారం ఉదయం షాపు తెరిచేందుకు వెళ్లగా షాపు తాళాలు పగలు కొట్టి ఉన్నట్లు గుర్తించానని అన్నారు. షాపులో ఉన్న రూ.12 వేలు, ముఖ్యమైన సామాన్లు చోరీకి గురైనట్లు తెలిపారు. పోలీసులు షాపును పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చీటింగ్ కేసు నమోదు

ప్రజాశక్తి - తుని

అధిక వడ్డీ, తక్కువ ధరకే బంగారాన్ని ఇస్తానని ప్రజలను మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు సిఐ ఎం.గీతరామకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని సత్యవరం గ్రామానికి చెందిన పెద్దిరెడ్డి వెంకటేశ్వరరావు, అతని కుటుంబ సభ్యులు తుని పట్టణంలో గత కొంతకాలంగా శ్రీ శ్రీనివాస బంగారపు షాపు ఏర్పాటు చేసి క్రయ, విక్రయాలు సాగిస్తున్నారు. అతని కుటుంబ సభ్యులు ఇటీవల కాలంలో తుని, కోటనందూరు, ఇతర మండలాల్లో వారి ఖాతాదారుల వద్ద అధిక వడ్డీలు, బంగారం తక్కువ ధరకు ఇస్తామని ఆశ చూపించి అనేక మంది నుంచి పెద్ద మొత్తంలో నగదు వసూలు చేశారు. ప్రస్తుతం బంగారు షాపు మూత వేసి ఉండడంతో షాప్ యజమానులకు, వారి కుటుంబ సభ్యులకు బాధితులు ఫోన్ చేసినప్పటికీ ఎత్తకపోవడంతో తాము మోసపోయామని తెలుసుకొని సుమారు 20 నుంచి మంది బాధితులు పోలీసులను ఆశ్రయించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - కడియం

కడియం చైతన్య నగర్ రైల్వే గేట్ సమీపంలో కడియం నుంచి జేగురుపాడు వెళ్లే ఆర్ అండ్ బి రోడ్ ప్రక్కన గల పొదల్లో సుమారు 40 ఏళ్ల వయస్సు గల గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు కడియం సిఐ ఎ.వెంకటేశ్వరరావు తెలిపారు. మృతుని శరీరంపై నీలం రంగు ప్యాంటు ఉందన్నారు. మృతుడు రెండు రోజుల క్రితం ఈ ప్రాంతంలో మతి స్థిమితం లేకుండా తిరిగినట్లు స్థానికులు చెప్పారన్నారు. మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు. మృతుని ఆచూకీ తెలిసినవారు కడియం పోలీస్ స్టేషన్ సిఐ 94407 96587, ఎస్ఐ 93477 05890 నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు.

జనధన్ ఖాతాల ద్వారానే పథకాలు

ప్రజాశక్తి - జగ్గంపేట

పిఎం జనధన్ యోజన సేవింగ్స్ ఖాతాల ద్వారానే ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్నట్లు ఎస్‌బిఐ జిఎం హేమంత్‌కుమార్ తెలిపారు. మంగళవారం మండలంలోని మర్రిపాక పంచాయతీ కార్యాలయం వద్ద ఎస్‌బిఐ ఆధ్వర్యంలో సాచురేషన్ అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాతాలు ఉన్న వారు వాటిని రన్ చేసుకోవాలన్నారు. ప్రభుత్వ సామాజిక భద్రతా పథకాలు, ఆర్థిక కార్యక్రమాలు, సైబర్ సెక్యూరిటీపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మర్రిపాక, గుర్రంపాలెం సర్పంచ్‌లు జగతం ఆనందరావు, చీపురుపల్లి లక్ష్మీ, ఎంపిడిఒ ఎవిఎస్.చంద్రశేఖర్, డిప్యూటీ తహశీల్దార్ పార్థసారథిలను ఎస్‌బిఐ అధికారులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో తుని రీజినల్ మేనేజర్ ప్రసాద్‌రావు, ఎజిఎం శ్రీధర్ పాల్గొన్నారు.

మహిళా రైతులకు అవగాహన

ప్రజాశక్తి - గొల్లప్రోలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'మేరా రేషన్ మేరా అభిమానం' కార్యక్రమంలో చేబ్రోలు పట్టు పరిశ్రమ కేంద్రం వద్ద మహిళా రైతులకు పట్టు పరిశ్రమపై మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సిల్క్ బోర్డ్ సైంటిస్ట్ భువనేశ్వరి మాట్లాడుతూ పట్టు పరిశ్రమ కుటీర పరిశ్రమ వంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా వరల్డ్ ఫొటోగ్రఫీ డే

ప్రజాశక్తి - యంత్రాంగం

పిఠాపురం స్థానిక ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పంపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక సూర్యారాయ విద్యానంద గ్రంథాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత కెమెరా సృష్టికర్త లూయిస్ దాగురే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు ఆర్.లోవరాజు, గౌరవ అధ్యక్షులు బాలసుబ్రమణ్యం, సీనియర్ ఫోటోగ్రాఫర్స్ గోపి, సూరిబాబు, కార్యదర్శి శివశంకర్, సహాయ కార్యదర్శి నాని, సభ్యులు పాల్గొన్నారు.

యు.కొత్తపల్లి స్థానిక విష్ణు ఆలయంలో మండల ఫోటో, వీడియో వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని నిర్వహించారు. తొలుత ఫోటోగ్రఫీ సృష్టికర్త లూయిస్ దాగురే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు పిట్ల శ్రీను, ప్రధాన కార్యదర్శి అలవరపు నాగేశ్వరరావు, ఉప కార్యదర్శి కడియాల వినోదు, వాసంశెట్టి కాశి, గొల్లపల్లి రమణ, జగ్గారావు పాల్గొన్నారు. **పెద్దాపురం** ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక రాజు గారి వీధిలో ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబురాజు పాల్గొని కెమెరా సృష్టికర్త లూయిస్ దాగురే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. యూనియన్ అధ్యక్షుడు అల్లాడ రమణమూర్తి, కార్యదర్శి ఎస్ఎల్.రెడ్డి, కోశాధికారి బల్ల సతీష్, మాజీ అధ్యక్షులు వరహాల రాజు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పిఠాపురంలో నివాళులర్పిస్తున్న ఫొటోగ్రాఫర్లు

మాజీ మంత్రి కురసాలకు పితృవియోగం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

సత్యనారాయణ

మాజీ మంత్రి కురసాల కన్నబాబు తండ్రి సత్యనారాయణ కన్నుమూశారు. మంగళవారం ఒక ప్రయివేట్ హాస్పటల్లో చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించి మృతి చెందారు. గత కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. కురసాల పార్థివ దేహానికి వైసిపి నేతలు సజ్జల రామకృష్ణారెడ్డి, బొత్స సత్యనారాయణ, జడ్‌పి ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాల్, ఎంఎల్‌సిలు పేరాబత్తుల రాజశేఖరం, వరుదు కల్యాణి, అనంత బాబు, మాజీ ఎంపిలు వంగా గీత, తోట నరసింహం, మార్గాన భరత్, మాజీ మంత్రులు దాడిశెట్టి రాజా, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, గుడివాడ అమర్నాథ్, జోగి రమేష్, ఎల్లంపల్లి శ్రీనివాస్, మాజీ ఎంఎల్ఎలు ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి, జక్కంపూడి రాజా, పిల్లి అనంతలక్ష్మి, ఆదిత్య విద్యాసంస్థల అధినేత నల్లమిల్లి శేషారెడ్డి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఎంఎల్ఎ పంతంను కలిసిన మంత్రి సుభాష్

ప్రజాశక్తి - కరప

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి శుభాష్ ఎంఎల్ఎ పంతం నానాజీని మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం కాకినాడ గోడారిగుంటలోని ఎంఎల్ఎ నానాజీ క్యాంపు కార్యాలయానికి మంత్రి విచ్చేశారు. ఈ సందర్భంగా మంత్రికి ఎంఎల్ఎ పుష్పగుచ్ఛం అందించి, శాలువా కప్పి స్వాగతం పలికారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

పాస్ పోర్ట్ పోయినది

తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం వెంకటరాయపురం కాకరపర్రు గ్రామానికి చెందిన పంపన శ్రీరామ దుర్గ వర ప్రసాద్ పాస్ పోర్ట్ **నెం. S 1607868** తీసుకుని పెరవలి జిరాక్స్ నిమిత్తం వెళ్తుండగా మార్గ మధ్యలో పడిపోయింది దొరికిన వారు క్రింది అడ్రస్ కు అందజేయగలరు

పంపన శ్రీరామ దుర్గ వర ప్రసాద్
S/o సీతారాముడు
డోర్ నెం-2-73/2
వెంకటరాయపురం, కాకరపర్రు
పెరవలి మండలం-534331
తూర్పుగోదావరి జిల్లా
పోన్ నెం-9493713288

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

ప్రజాశక్తి - జగ్గంపేట

అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రావతి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక యుటిఎఫ్ కార్యాలయం వద్ద ఐసిడిఎస్ జగ్గంపేట ప్రాజెక్టు యూనియన్ మహాసభ కె.రత్నం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వంలో 42 రోజులు సమ్మె చేసినప్పుడు ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి నాయకులు అంగన్‌వాడీలకు న్యాయం చేస్తామని హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చాక వేతనాలు పెంచే విషయాన్ని మరిచారన్నారు. అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, మినీ వర్కర్స్‌ని మెయిన్‌గా చేస్తూ జిఒ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆగస్ట్ 21న నిర్వహించే బ్లాక్‌డేలో అంగన్‌వాడీలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రాజెక్ట్ అధ్యక్ష, కార్యదర్శులుగా కె.రత్నం, బి.సుజాత, కోశాధికారిగా వైవి.రాజేశ్వరి, గౌరవ అధ్యక్షురాలుగా ఇ.చంద్రావతి, ఉపాధ్యక్షులుగా ఆర్.శ్యామల, అనంతలక్ష్మి, సహాయ కార్యదర్శిలుగా ఎం.సుభారత్నం, పి.లీల, తదితరులు పాల్గొన్నారు.

మహాసభలో మాట్లాడుతున్న చంద్రావతి

ఆర్మీ ర్యాలీలో విషాదం

పరుగు పరీక్షలో కుప్పకూలిన యువకుడు

ప్రజాశక్తి - కాకినాడ

జిల్లా క్రీడా మైదానంలో జరుగుతున్న ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీలో విషాదం చోటు చేసుకుంది. పరుగు పరీక్షల్లో పాల్గొన్న యువకుడు కుప్పకూలి మృతి చెందాడు. విజయనగరం జిల్లా సంతకవిటి మండలం శ్రీహరినాయుడుపేటకు చెందిన జి.సాయి కిరణ్(20) మంగళవారం పరుగు పరీక్షలో పాల్గొన్నాడు. ఆయాసంతో ఒక్కసారిగా కుప్పకూలి పోయాడు. వెంటనే అతన్ని అంబులెన్స్‌లో జిజిహెచ్‌కు తరలించారు. చికిత్సతో కోలుకున్న సాయికిరణ్ తోటి స్నేహితులతో కాసేపు మాట్లాడాడు. సాయంత్రం ఐదు గంటల సమయంలో ఒక్కసారిగా ఎగ ఊపిరికి గురై మృతి చెందాడు. కార్డియార్డిక్ అరెస్టుతో సాయికిరణ్ మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని సిఐ పెద్దిరాజు తెలిపారు.

రూ.6.29 కోట్ల రుణాల పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

మండల పరిధిలోని 23 గ్రామాల్లో ఉన్న 39 డ్వాక్రా గ్రూపులకు రూ.6.29 కోట్ల రుణాలను ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప పంపిణీ చేశారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ భవన్లో వెలుగు ఎపిఎం పి.సూర్యనారాయణ అధ్యక్షతన డ్వాక్రా మహిళలకు బ్యాంకుల రుణ మేళా సభ నిర్వహించారు. ఈ సభలో ఎంఎల్ఎ మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, అనేక రకాల ఆర్థిక సహాయ, సహకారాలు అందిస్తుందన్నారు. అనంతరం మహిళా సంఘాలకు రుణాలకు సంబంధించిన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు మొయిళ్ళ కృష్ణమూర్తి, మాజీ అధ్యక్షులు కొత్తిమ్ వెంకట శ్రీనివాసరావు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, ఎం.ఆదినారాయణమూర్తి, నూనె రామారావు, రేలంగి వెంకటరావు పాల్గొన్నారు.

కార్పెంటర్లకు ఘన సత్కారం

ప్రజాశక్తి - కాకినాడ

కార్పెంటర్స్ డే వారోత్సవాలలో భాగంగా ప్రముఖ హెచ్‌డిహెచ్ఎంఆర్ కంపెనీ యాక్షన్ టెసా సంస్థ జిల్లాలోని పలువురు కార్పెంటర్లను మంగళవారం ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా సంస్థ డిజిఎం డాక్టర్ వై.జనార్ధనరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో వడ్రంగి కళ అనేది కనుమరుగైపోతున్నదని అన్నారు. ఈ కళను బతికించుకోవాలంటే వడ్రంగి కళాకారులు ఆధునికత వైపు అడుగులు వేయాలని సూచించారు. ఇంటీరియర్ నిర్మాణంలో యాక్షన్ టెసా ప్రొడక్ట్స్ హెచ్‌డిహెచ్ఎంఆర్, బిఒఐఎల్ఒ, ఎండిఎఫ్, హెచ్‌డిహెచ్ఎంఆర్ డోర్స్‌తో ఆకర్షణీయంగా తీర్చిదిద్దడంలో వీటి పాత్ర కీలకమైనదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆథరైజ్డ్ డిస్ట్రిబ్యూటర్ అనుకుల అల్యూమినియమ్స్ ప్రొప్రైటర్ అనుకుల గాంధీ, సంస్థ స్థానిక ఎగ్జిక్యూటివ్ బొందల సంతోష్, జిల్లాకు చెందిన కార్పెంటర్ల యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

కార్పెంటర్‌ను సత్కరిస్తున్న టెసా సంస్థ ప్రతినిధులు

సెంటర్లలో బ్రిడ్జిలు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - జగ్గంపేట

జాతీయ రహదారి ప్రధాన సెంటర్లలో బ్రిడ్జిలు ఏర్పాటు చేయాలని ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ హైవే అధికారులను కోరారు. మంగళవారం స్థానిక నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. గండేపల్లి మండలం మురారి నుంచి కిర్లంపూడి మండలం సోమవరం వరకు జాతీయ రహదారి విస్తరించి ఉందన్నారు. గడచిన కాలంలో 30 వేల ప్రమాదాలు జరిగి 5 వేలకు పైగా ప్రజలు చనిపోయారన్నారు. ప్రమాదాల నివారణకు నేషనల్ హైవే అథారిటీ చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు ఎస్‌విఎస్. అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, తాతాజీ, బద్ది సురేష్, పిలా మహేష్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి

ప్రజాశక్తి - తాళ్లరేవు

పర్యావరణ పరిరక్షణకు ప్రతి విద్యార్థి కృషి చేయాలని మంజేరు డిసి వైస్ ఛైర్మన్ కొత్తూరు కాశీ ఈశ్వరుడు పిలుపునిచ్చారు. మంగళవారం పటవల ప్రాథమిక పాఠశాలలో ఈశ్వరుడు పుట్టిన రోజు సందర్భంగా మొక్కలు నాటారు. పాఠశాల ఆవరణలో నాటిన మొక్కలను సంరక్షించాలని ఆయన కోరారు. తొలుత కొత్తూరులో కాశీతో ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మొక్కను నాటుతున్న కాశీఈశ్వరుడు

గుర్రపు డెక్క తొలగింపు పూర్తి

ప్రజాశక్తి - సామర్లకోట

గోదావరి కాలువలో గుర్రపు డెక్క తొలగింపు పనులు పూర్తి చేసినట్లు గోదావరి ప్రాజెక్టు వైస్ ఛైర్మన్ సుధాకర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని హుస్సేన్‌పురం వద్ద గుర్రపు డెక్క, చెత్త తొలగింపు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో ఇరిగేషన్ కాలువలను విస్మరించడంతో కాలువలు గుర్రపు డెక్క, చెత్తతో నిండిపోయాయని అన్నారు. కూటమి పాలనలో కాలువల్లో చెత్త, గుర్రపు డెక్కను పూర్తిస్థాయిలో నిర్మూలించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు ప్రత్యేక డ్రైవ్

ప్రజాశక్తి - తాళ్లరేవు

జాతీయ రహదారి 216పై ప్రమాదాల నివారణకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఎఎస్‌పి ఎస్. శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం మండలంలోని ఎన్‌హెచ్ 216పై ఏర్పాటు చేసిన వేగ నియంత్రణ పరికరాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. సుంకరపాలెం జంక్షన్ నుంచి చొల్లంగి మధ్యలో అత్యధిక ప్రమాదాలు జరుగుతుండడంపై అధ్యయనం చేసి ఒక నివేదికను ఎస్‌పికి సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ పర్యటనలో కాకినాడ రూరల్ సిఐ చైతన్యకృష్ణ, కోరంగి ఎస్ఐ పి.సత్యనారాయణ, ఎన్‌హెచ్ సేఫ్టీ ఆఫీసర్ హరికుమార్ పాల్గొన్నారు.

చెత్త సేకరణ పరిశీలన

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని అచ్చంపేట గ్రామ పంచాయతీలో చెత్త సేకరణ కార్యక్రమాన్ని జడ్‌పి సిఇఒ వివిఎస్.లక్ష్మణరావు మంగళవారం పరిశీలించారు. గ్రామంలో ఇంటింటా గార్బేజ్ కలెక్షన్ సంబంధించి గృహాలను సందర్శించి పరిశీలించారు. ప్రతి ఇంటి నుంచి సేకరించే తడి, పొడి చెత్త విషయంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఎస్‌డబ్ల్యుపిసి షెడ్‌ను ఆయన సందర్శించి వర్మీ కంపోస్ట్ తయారీ విధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కె.హిమమహేశ్వరి, డిప్యూటీ ఎంపిడిఒ మల్లాడి భైరవమూర్తి, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

IN THE COURT OF THE III ADLL DISTRICT JUDGE : KAKINADA
A.S. 58/2025

Between:
Canara Bank,
Nagamalli thota Branch, Kakinada,Rep.,byits Authorized Attorney, Jaleem Jeevan Raj.
...Appellant

and

Pumbala Reshma
...Respondent

Pumbala Reshma,
W/o. Srinivasa Rao, D.No. 85-1-7, I.T.I. Srinagar, Morampudi, Rajahmundry.

In the above matter the appellant filed this appeal against you. The Hon'ble Court pleased to order notice to you for appearance either personally or through Advocate **on 12-11-2025 at 10.30 A.M.** Otherwise the matter will be disposed off in you absence.

G.S.M.N. SWAMY, B.Com, B.L.,
G.A.S.S. JYOTHI, B.L.,
Advocates, #8-24-6, BF-1,
Gandhi Nagar,
KAKINADA - 4. Cell: 9866191397

ప్రకటన

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS.No.321/2009

Pulapa Sunitha D/o.Sreenivas, R/o. Pochavaram, Tallapudi Mandal, E.G.Dt. ...వాది
Pulapa Sreenivas and Others ...ప్రతివాదులు
D7. Vakkantula Suvarna Ratnam, D/o.Narendra , H/o.Rulla Subba Rao, Kumaradevam, Vovvuru Mandal.
D8. Vakkantula Mery Ratnam, D/o. Narendra , H/o. Rulla Subba Rao, Kumaradevam, Kovvuru Mandal.
D9. Vakkantula Sharoon Ratnam, D/o.Narendra, H/o. Rulla Subba Rao, Kumaradevam, Kovvuru Mandal.

వాయిదా తేది. 25-08-2025

పై నెంబరు దావాలోని 7 టు 9 ప్రతివాద్లు అయిన మీకు ఎన్నిసార్లు కోర్టు ద్వారాను మరియు రిజిష్టర్డు పోస్టు ద్వారన దావా సమనులు పంపినాము. వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా నిలువరించుచున్నారు. కావున మీరు పై తెలిపిన వాయిదా తేదిన ఉదయం **గం॥10.30ని॥లకు** పై కోర్టు వారి సమక్షమున స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరు అయి మీకు ఆక్షేపణలు ఏమైన ఉన్నచో తెలియపరచుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

K.S.RAGHAVULU
Advocae
13-11-14/6,Kovvur,W.G.Dt.
Cell.9441116118

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం XI అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

O.P.No.298/2024

Between:
సిరిపాటి యోసెబు ...పిటీషనర్
Vs
సిరిపాటి మణి వగైరా ...రెస్పాండెంట్స్
2nd Respondent:
దరమ్ జాన్ @ జాన్‌రెడ్డి, S/o.సత్తిపాడు, వయస్సు 30, తిమ్మరాజుపాలెం, నిడదవోలు మండలం, తూ.గో.జిల్లా.

పై నెంబరు గ్రంథంలో 2వ రెస్పాండెంట్ అయిన దరమ్ జాన్ @ జాన్‌రెడ్డి, S/o.సత్తిపండు, తిమ్మరాజుపాలెం, నిడదవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా కోర్టు నుండి ఎన్నిసార్లు సమన్లు పంపినా తీసుకోనందున శ్రీకోర్టు వారు పత్రికా ప్రకటన ద్వారా సమన్లు అమలు నిమిత్తం ఆర్డరు వేసినందున ఈ ప్రకటన ఇవ్వడమైనది. కావున సదరు రెండవ రెస్పాండెంట్ ది.25-08-2025 తేదీన ఉదయం 10-30 ని॥లకు శ్రీకోర్టు వారి ఎదుట స్వయంగా కాని న్యాయవాది ద్వారా కాని హాజరై తమ ఆక్షేపణలు తెలియపర్చవలసిందిగా కోరుచున్నాము. లేనియెడల పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచడమైనది.

గన్నమని వీరవెంకట కృష్ణారావు
తాడేపల్లిగూడెం పిటీషనర్ తరపు అడ్వకేట్
తేది. 18-08-2025 సెల్: 9441043969

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

C.I.P.No.17/2025

Between:-
తడాలా వీర వెంకట సత్యనారాయణ ...పిటీషనర్
మరియు
1. గుండాబత్తుల ఈశ్వర రావు, S/o.నాయుడు, హిందూ, బిజినెస్, వయసు46సంవత్సరాలు, D.No.1-4-41/2, దుద్దువారి అగ్రహారం, అమలాపురం-533201.
2. గుండాబత్తుల శ్రీనివాస రావు, S/o.నాయుడు, హిందూ, బిజినెస్, వయసు46సంవత్సరాలు, D.No.11-1-3, వానపల్లి స్ట్రీట్, అమలాపురం-533201 ...రెస్పాండెంట్స్

ఇందలి పిటిషనర్ ఐన తడాలా వీర వెంకట సత్యనారాయణ గారి బాకీ దారు అయిన 1వ రెస్పాండెంట్ గుండాబత్తుల ఈశ్వర రావు, 2వ రెస్పాండెంట్ ఐన గుండాబత్తుల శ్రీనివాసరావు తో లాలూచీ గా బాకీ దారు తాలూకు అమలాపురం మున్సిపాలిటీ చెందిన అమలాపురం గ్రామం తాలూకా సావరం రోడ్ నుంచి మెయిన్ రోడ్ ఏరియాకు చెందిన ఏడిద చక్రధర్ నగర్ కు చెందిన **Z Dry, R.S.No.384-4** లో ఉత్తరం వైపు 170Sq.yds.కలిసి వున్న డాబా **నెం.1-4-14/2** గల ఇంటిని 2వ రెస్పాండెంట్ పేరున క్రియ దస్తావేజు సృష్టించినందున సదరు దస్తావేజు అమల జరగ నేరదు. అట్టి చర్య వల్ల 1,2 రెస్పాండెంట్స్ దివాళా కోరులుగా నిర్ధారణ చేయుచు, సదరు దస్తావేజు తాలూకు ఆస్తిని అఫీషియల్ రిసీవర్ గారికి అప్పగించి నిజమైన బాకీ దారులు అందరికీ అందుబాటులో ఉందామని కోరుతూ పై కోర్టులో పిటిషన్ దాఖలు చేయబడినందున ఇందుకు ఇంకను బాకీ దారులు వున్నాను, ఇందుకు ఆక్షేపణలు వున్నాను ఇవి **4-9-2025న** ఉదయం **గం॥10.30ని॥లకు** పై కోర్టుకు హాజరు ఐయ్యి తెలుపుకొనవలసినదిగా యావన్మందికి ఈ ప్రకటన మూలంగా శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం తెలియ చేయడంఐనది.

డి.వి.వి.ఎస్.మూర్తి(బాబీ)
పిటీషనర్ తరపు అడ్వకేట్
సెల్.9848344577

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన) వారి కోర్టులో

DEBTOR I.P. No. 16/2025

Between:-
Sri Akshaya Jewelers & Finance, Cheyyeru, Katrenikona Mandal, Prop: Saladi Veeravenkata Satya bhaskara Subrahmanya Sivaji, S/o Gopala Rao, Sattemmatalli Garden Shop, Ch Gunnepalli, Mummidivaram Mandal ...Petitioner

Vs

1. Sivarama Silvers, Prop: Nallamilli Sriharsha S/o.not known, Nallamandu Street, Gandhi Center. Rajamahendravaram, Rajamahendravaram JCJ, EG Dt. Mobile No 9966973973.
2. Sait Jeevan Chand, S/o not known, Beside Sarada Convent. Machiraju Street, Amalapuram - 533 201, Amalapuram JCJ. Mobile No 9441238601
3. Bhavani Gold & Jewelers Prop Prajapathi Ramesh, S/o. not known. D No 31-9-9, Kalahasthi Complex KVR Swami Road, Gandhi Statue back side, Nallamandu lane, Rajamahendravaram JCJ, E G Dt Mobile No 8099899509
4. Yalamarthi Umamaheswararao, S/o not known. Hindu, Age 80 years. Machiraju Street. Amalapuram - 533 201, Amalapuram JCJ. Office Address: Vinayaka Byankars, Beside Ambika Jewelers, Main Raod, Amalapuram - 533 201, Amalapuram JCJ Mobile No 9441045935
5. Balasadi Kasubabu, S/o Dharama Rao, Hindu, Age 40 years. Kothapalem (Molletimoga), Katrenikona Mandal, Mummidivaram JCJ. Mobile No 9542492261
6. Dhanalakshmi Jewelers, Prop Sait Sanjay Jain, S/o not known, age 48 years, Prop Dhanalakshmi Gold, Gold Market, Amalapuram-533 201, Amalapuram JCJ Mobile No 9676223455
7. Galidevara Narasimhamurty @ Bullayya, S/o Arjunudu, Hindu, Age 38 years, Kaluvagattu, Ch Gunnepalli, Mummidivaram Md. Mummidivaram JCJ. Mobile No 9494567772
8. Galidevara Veeravenkata Satyanarayana, S/o Malleswara Rao, Hindu, Age 50 years, Kaluvagattu, Ch Gunnepalli, Mummidivaram Mummidivaram JCJ. Mobile No 9951131744.
9. Rambala Murali, S/o Venkateswara Rao, Hindu, Age30years, Chinagadavilli Road, Uppudi, Katreni kona Mandal, Mummidivaram JCJ. Mobile No 7598494473.
10. Kankatala Sai @ Pattila Sai, S/o Samba Murthy, Hindu, Age 40 years, Back of Godavari Furniture, Main Road, Kothapeta, Kothapeta JCJ. Mobile No 9849267888
11. Saladi Sathiraju, S/o Sriramamurthy, Hindu. Age 45 years, Uppudi, Katrenikona Mandal, Mummidi varam JCJ.
12. Kunapureddy Venkata Suryanarayana, S/o Narayana, Hindu, age 70 years, Rtd. R I, T. Kothapalli, i Polavaram Mandal, Mummidivaram JCJ. Mobile No 9581237789.
13. Jagata Kumari, W/o Govinda Rao, Hindu, Age 50 years, Hindu, age 70 years, Kaluvagattu, Ch Gunnepalli, Mummidivaram Mandal, Mummidivaram JCJ.
14. Vinayaka Fancy, Prop: Bokka Srinivas, S/o not known, Hindu, age 28 years, Opp; Grama Panchayat, Main Raod, Katrenikona village and Mandal, Mummidivaram JCJ.
15. Grandhi Ramesh, S/o Satyanarayana Murthy, Hindu, Age 45 years, Main Road, Near SBI, Katrenikona village and Mandal, Mummidivaram JCJ
16. Bongiri Srinivas. S/o not known, Hindu, Age 45 years, Machiraju Street, Opp Ratibadi, Amalapuram - 533 201, Amalapuram JCJ, Mobile No 9652441246.
17. Ashapuri Shop, Prop: Mahipal Jain, S/o, not known, Hindu, Age 50 years. Court Street, Narasapuram, WG Dt.
18. Swastik Jewelers, Prop: Sait Aniljain, S/o not known, Hindu, Age 40 years, DNo 5-604, Upstairs Shop No 2, Court Street, Narasapuram, W.G.Dt. Mobile No 9299944007
19. Siva Sakthi Jewelers, prop: Kalyan Singh Dora. S/o not known, Hindu, age 50 years,, Near Vinayaka Temple, Market Street, Amalapuram, Amalapuram JCJ.
20. Murupuri Lakshmi, W/o Veereswara Rao, Hindu, age 50 years, Besides SBI, Cheyyeru, Katrenikona Mandal, Mummidivaram JCJ
21. Guddati Srinivasa Rao @ Abbulu, S/o Narayana Murthy, Hindu, age 45 years, Lankatallemma Gudi, Gedelanka, Mummidivaram Mandal Mummidivaram JCJ.
22. Pedamallu Satyanarayana @ Jemindar, S/o Not Known, Hindu, Age 70 years, Pasarlapudi Lanka, Mamidikuduru Mandal, Razole JCJ ...Respondents

ఇందలి పిటీషనర్ ఐన శ్రీ అక్షయ జ్యూవలరీ & ఫైనాన్స్, చెయ్యేరు ప్రొప్రైటర్ సలాది వీర వెంకట సత్య భాస్కర సుబ్రహ్మణ్యం శివాజి, ఇందలి రెస్పాండెంట్స్ **1to 22 లకు** ఇవ్వాల్సిన బాకీ తీర్చ గలిగే స్తోమత లేదు అని, తనను దివాళా కోరుగా నిర్ధారణ చేయెంచమని కోరుచు పై కోర్టులో పిటిషన్ దాఖలు చేసినందున, ఇందుకు రెస్పాండెంట్స్‌గా చూపిన వ్యక్తులు కాక ఇంకనూ ఎవరికైనను ఆక్షేపణలు గాని క్లెయిమ్స్ గాని ఉన్నయెడల ఇవి **ది.04-09-2025న** ఉదయం **10.30ని॥లకు** పై కోర్టులో హాజరు ఐయి తెలుపుకొనవలసినదిగా యావన్మంది ప్రజానీకానికి శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు పబ్లిక్ నోటీసు ఈ ప్రకటన మూలముగా తెలియజేయడమైనది.

డి.వి.వి.ఎస్.మూర్తి (బాబీ)
పిటీషనర్ తరపు అడ్వకేట్,
అమలాపురం
సెల్.9848344577

అమలాపురం
14-08-2025

జనరల్ నోటీసు

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

I.P.No.13/2025

Between-
శ్రీఖాకోళపు రామసుబ్రహ్మణ్యం,తండ్రి: రాజారావు, వయస్సు 47 సం.లు, హిందూ, వ్యాపారం, ఫ్లాట్ నెం. 103, తిరుమల సాయి నిలయం, నరసయ్య అగ్రహారం,భీమవరం-1, ప.గో.జిల్లా. ...పిటీషనరు

అండ్

1) యెండూరి నాగేశ్వరరావు, తండ్రి: సత్యనారాయణ మూర్తి, వయస్సు 65సం.లు, హిందూ, వ్యాపారం, డోర్ నెం.3-2-3/1, బ్యాంక్ వీధి, కూచిమంచి అగ్రహారం, అమలాపురం, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.
2) పెంజెర్ల నగేష్, తండ్రి: రంగారావు, వయస్సు 43 సం.లు, హిందూ, వ్యాపారం, డోర్ నెం.5-2-47/15, గొల్లగూడెం ఏరియా, అమలాపురం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా.
3) పెంజెర్ల ఫణీంద్రకుమార్, తండ్రి: రంగారావు, వయస్సు 43 సం.లు, హిందూ, వ్యాపారం, డోర్ నెం.5-2-47/15, గొల్లగూడెం ఏరియా, అమలాపురం, డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా. ...రెస్పాండెంట్స్

పై నెంబరులో 1వ రెస్పాండెంట్‌ను ఇన్సాల్వెంట్‌గా డిక్లేర్ చేయించమని, 2వ రెస్పాండెంట్ పేరున 1వ రెస్పాండెంట్ ది.17-05-2025వ సం. తేదీన వ్రాయించి అమలాపురం సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో దస్తావేజు నెం.4500/2025గా రిజిష్టర్ కాబడిన క్రయదస్తావేజును మరియు 3వ రెస్పాండెంట్ పేరున 1వ రెస్పాండెంట్ ది.17-05-2025వ సం. తేదీన వ్రాయించి అమలాపురం సబ్ రిజిష్టార్ వారి ఆఫీసులో దస్తావేజు నెం.4505/2025గా రిజిష్టర్ కాబడిన క్రయదస్తావేజును రద్దు చేయించమని, క్రయదస్తావేజుల షెడ్యూలు ఆస్తిని రిసీవర్‌కు అప్పగించి, వేలం వేయించగా వచ్చిన మొత్తమును 1వ రెస్పాండెంట్ ఋణదాతలకు పంచమని మరియు ఇతర పరిహారములు కోరుచూ పిటీషనరు ఇన్సాల్వెన్సీ పిటీషను దాఖలు చేసినారు. కావున సదరు పిటీషనుపై ఎవ్వరికైననూ ఏమైనా అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న ఎడల పై కోర్టువారి ఎదుట ది.25-08-2025వ సం. తేదీన ఉదయం 10-30గం.లకు స్వయముగా గాని, అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరై తెలియపర్చుకొనవలెను. లేనిచో పిటీషన్‌ను మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు

ప్రాపర్టీ నెం.1: దస్తావేజు నెం.4500/2025రు రీత్యా 2వ రెస్పాండెంట్‌కు 1వ రెస్పాండెంట్ దఖలు పరచిన ఆస్థి వివరం

1వ ప్రతి:- డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం యస్.ఆర్.ఒ, అమలాపురం మండలం, అమలాపురం గ్రామం తాలూకు రి.స.నెం.411/1ఎ,బిరులలో చ.గ.56.58ల స్థలము యిందలి డోర్ నెం.5-2-131/25డిరు గల డాబా కొట్టుకు హద్దులు.
తూర్పు:- జాయింటు గోడ-41 అడుగుల 10 అంగుళాలు
దక్షిణం:- మున్సిపల్ సిమెంట్ రోడ్-12 అడుగుల 2 అంగుళాలు
పడమర:- జాయింటు గోడ-41 అడుగుల 10 అంగుళాలు
ఉత్తరం:- దిగువ 2వ ప్రతి-12 అడుగుల 2 అంగుళాలు
2వ ప్రతి:- డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం యస్.ఆర్.ఒ, అమలాపురం మండలం, అమలాపురం గ్రామం తాలూకు రి.స.నెం.411/1ఎ, బి రులలో చ.గ.18.71ల ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు.
తూర్పు:- జాయింటు గోడ-13 అడుగుల 9 అంగుళాలు
దక్షిణం:- పై 1వ ప్రతి-12 అడుగుల 2 అంగుళాలు
పడమర:- యెండూరి వెంకటాచలం గారి స్థలం-13 అడుగుల 9 అంగుళాలు
ఉత్తరం:- దిగువ 3వ ప్రతి-12 అడుగుల 2 అంగుళాలు
3వ ప్రతి:- డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం యస్.ఆర్.ఒ, అమలాపురం మండలం, అమలాపురం గ్రామం తాలూకు రి.స.నెం.411/1ఎ, బి రులలో చ.గ.2 ల ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు.
తూర్పు:- పెంజర్ల ఫణీంద్రకుమార్ గారికి విక్రయించిన స్థలం
దక్షిణం:- పై 2వ ప్రతి
పడమర:- క్లయిమెంటు స్థలం
ఉత్తరం:- షేక్ అహమ్మద్ గారు వగైరాల స్థలం
వెరశి మొత్తం మూడు ప్రతుల తాలూకు చ.గ.77.29ల స్థలము యిందలి డాబా కొట్టు, రివాజు రాకపోకల మార్గములు, యావత్తు యీజిమెంటు హక్కులు సర్వం సహా.

ప్రాపర్టీ నెం.2:- దస్తావేజు నెం.4505/2025రు రీత్యా 3వ రెస్పాండెంట్ కు 1వ రెస్పాండెంట్ దఖలు పరచిన ఆస్తి వివరం

1వ ప్రతి:- డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం యస్.ఆర్.ఒ, అమలాపురం మండలం, అమలాపురం గ్రామం తాలూకు రి.స.నెం.411/1ఎ,బిరులలో చ.గ.56.58ల స్థలము యిందలి డోర్ నెం.5-2-131/25డిరు గల డాబా కొట్టుకు హద్దులు.
తూర్పు:- క్లయిమెంటుకు విక్రయించిన స్థలం - 41 అడుగుల 10 అంగుళాలు
దక్షిణం:- మున్సిపల్ సిమెంట్ రోడ్-12 అడుగుల 2 అంగుళాలు
పడమర:- జాయింటు గోడ-41 అడుగుల 10 అంగుళాలు
ఉత్తరం:- దిగువ 2వ ప్రతి-12 అడుగుల 2 అంగుళాలు
2వ ప్రతి:- డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం యస్. ఆర్.ఒ, అమలాపురం మండలం, అమలాపురం గ్రామం తాలూకు రి.స.నెం.411/1ఎ, బి రులలో చ.గ.18.71 ల ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు.
తూర్పు:- క్లయిమెంటు స్థలం - 13 అడుగుల 9 అంగుళాలు
దక్షిణం:- పై 1వ ప్రతి-12 అడుగుల 3 అంగుళాలు
పడమర:- పెంజర్ల నగేష్ గారి స్థలం-13 అడుగుల 9 అంగుళాలు
ఉత్తరం:- దిగువ 3వ ప్రతి-12 అడుగుల 3 అంగుళాలు
3వ ప్రతి:- డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం యస్.ఆర్.ఒ, అమలాపురం మండలం, అమలాపురం గ్రామం తాలూకు రి.స.నెం.411/1ఎ, బి రులలో చ.గ.2 ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు.
తూర్పు:- క్లయిమెంటు స్థలం
దక్షిణం:- పై 2వ ప్రతి
పడమర:- పెంజర్ల నగేష్ గారి స్థలం
ఉత్తరం:- షేక్ అహమ్మద్ గారు వగైరాల స్థలం
వెరశి మొత్తం మూడు ప్రతుల తాలూకు చ.గ.77.29ల స్థలము యిందలి డాబా కొట్టు. రివాజు రాకపోకల మార్గములు, యావత్తు యీజిమెంటు హక్కులు సర్వం సహా.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

సాంబ్రాణి వెంకట సత్యనారాయణ
అడ్వకేట్,భీమవరం
తిక్కా వెంకట ప్రసాదరావు
అడ్వకేట్, అమలాపురం
సెల్.9440063075

అమలాపురం
ది.14-08-2025